# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 04 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 321 | పేజీలు 06 | వెల : 6/-


## సర్కార్ తీరు మారకపోతే.. జనమే తరిమికొడతారు..

**నల్గొండ ఘటనపై కేటీఆర్ సీరియస్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు.కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండి పడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

## ఓటింగ్‌లో భారత్ ప్రపంచ రికార్డు..

# 64 కోట్ల ఓట్లు!

- లోక్‌సభ పోలింగ్‌లో పాల్గొన్న 64.2 కోట్ల మంది భారతీయులు
- 68 వేల పర్యవేక్షక బృందాలు, కోటిన్నర మంది పోలింగ్ సిబ్బంది
- ఓట్ల లెక్కింపునకు ముందే ఆరోపణలకు ఆధారాలు చూపాలి
- మీడియాతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్






**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలలో రికార్డు స్థాయిలో భారతీయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాదాపు 64.2 కోట్ల మంది ఓటింగ్‌లో పాల్గొనడం ప్రపంచ రికార్డు అని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ వెల్లడించారు. వీరిలో 31.2 కోట్ల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రజాస్వామిక ప్రక్రియగా పేర్కొన్న ఈ ఎన్నికలలో 68 వేల పర్యవేక్షక బృందాలు, ఒకటిన్నర కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. ప్రచార సమయంలో కొందరు బడా నేతలు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘించినప్పుడు, పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎన్నికల అధికారులు స్పందించకపోవడంపై సోషల్ మీడియాలో 'లాపతా జెంటిల్మెన్ (అదృశ్యమైన పెద్దమనుషులు)' పేరిట మీమ్స్ చక్కర్లు కొట్టాయి. దీనిపై రాజీవ్‌కుమార్ స్పందిస్తూ తాము ఎక్కడికీ పోలేదని, నిత్యం అందుబాటులోనే ఉన్నామని చెప్పారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూలేని విధంగా నాలుగు లక్షల వాహనాలు, 135 ప్రత్యేక రైళ్లు, 1,692 వైమానిక సర్వీసులను వినియోగించామని వెల్లడించారు. ఈసారి కేవలం 39 ప్రదేశాల్లో మాత్రమే రీపోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈసారి రూ.10వేల కోట్ల విలువైన మద్యం, నగదు, ఉచిత బహుమతులు, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

### వదంతులు వద్దు.. ఆధారాలు చూపండి

ఎన్నికల ప్రక్రియను ఏకపక్షం చేసేందుకు కొందరు నేతలు రిటర్నింగ్ అధికారులు, జిల్లా మేజిస్ట్రేట్‌లను ఒత్తిడికి గురిచేశారంటూ వచ్చిన ఆరోపణలను సీఈసీ రాజీవ్‌కుమార్ తోసిపుచ్చారు. చేతనైతే తమ ఆరోపణలను బలపరిచే ఆధారాలను అందించాలని ఆయన సవాల్ చేశారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం కాకముందే.. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసిన వారి పేర్లను ప్రతిపక్ష నేతలు వెల్లడించాలని కోరారు. వదంతులను వ్యాపింపజేసి అందరిపై అనుమానం వచ్చేట్టు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను విదేశీ శక్తులు ప్రభావితం చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కానీ, దేశంలోపలి నుంచే ఈ ఆరోపణలు వస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలువురు జిల్లా మేజిస్ట్రేట్‌లకు, కలెక్టర్లకు ఫోన్లుచేసి బెదిరించారంటూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన ఆరోపణలపై సీఈసీ స్పందించారు. అలా బెదిరింపులతో ప్రభావితమైన జిల్లా మేజిస్ట్రేట్ ఎవరో పేరు చెప్పాలని నిలదీశారు. దేశంలో గత 70 ఏండ్లుగా ఇటువంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ ఆరోపణలకు ఒక్క సాక్షి కూడా లేరని వ్యాఖ్యానించారు.

### ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు

అన్ని ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ముందుగా పోస్టల్ బ్యాలట్లను లెక్కిస్తారని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని సీఈసీ స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు ప్రారంభమైన అరగంటకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలోని ఓట్లను లెక్కించడం ప్రారంబిస్తామని తెలిపారు. మెజారిటీ పోలింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలట్లు అతి తక్కువగా ఉన్నాయని, అందువల్ల వాటి లెక్కింపు త్వరగా పూర్తవుతుందని చెప్పారు. చివరగా వీవీప్యాట్‌లలో నమోదైన ఫలితాలను ఈవీఎంలలో నమోదైన ఫలితాలతో పోల్చి చూస్తామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ మూడు దశలుగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పాల్గొన్నారు.

## తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు



**న్యూఢిల్లీ:** తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో మూడు కోచ్‌లు దగ్ధమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. సోమవారం సాయంత్రం 4.20 గంటల సమయంలో తుగ్లకాబాద్, ఓఖ్లా మధ్య నడిచే తాజ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంటలు రాజుకున్నాయి. మూడు బోగీలకు మంటలు వ్యాపించాయి. దీంతో ఆగ్నేయ ఢిల్లీలోని సరితా విహార్ ప్రాంతంలో ఆ రైలును నిలిపివేశారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే ఎనిమిది ఫైర్ ఇంజిన్లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చెలరేగిన మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. ఈ అగ్ని ప్రమాదంలో డి3, డి4 కోచ్‌లు పూర్తిగా కాలిపోయినట్లు ఢిల్లీ ఫైర్ అధికారి తెలిపారు. డి2 కోచ్ పాక్షికంగా దగ్ధమైందని చెప్పారు. మరోవైపు మంటలు చెలరేగిన బోగిల్లోని ప్రయాణికులు త్వరగా ఇతర కోచ్‌లకు వెళ్లారని పోలీసులు తెలిపారు. రైలు ఆగడంతో ప్రయాణికులంతా కిందకు దిగినట్టు చెప్పారు. దీంతో ఈ అగ్నిప్రమాదంలో ఎవరికీ ఏమీ జరుగలేదని అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**జూమ్ మీటింగ్‌లో అభ్యర్థులకు సీఎం రేవంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎంపీ అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పోటా పోటీగా ఉన్న నియోజకవర్గాల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభమవుతుందనీ, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి పార్లమెంట్ అభ్యర్థులు, ఆ నియోజకవర్గం ఇంచార్జ్‌లు, మంత్రులు, ఏఐసీసీ కార్యదర్శులతో సీఎం రేవంత్ జూమ్ మీటింగ్‌లో నిర్వహించారు. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన మాట్లాడారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్న వారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలని సూచించారు. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతీ రౌండ్‌లోనూ క్షుణ్ణంగా పరిశీలించాలనీ, ప్రతీ ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు వ్యత్యాసం ఉంటే, వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతీ అభ్యర్థీ వీటన్నింటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు.

## సుమోటోగా ట్యాపింగ్ కేసు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాం చోటు చేసుకుంది. ఈ అంశాన్ని తెలంగాణ హైకోర్టు సు మోటోగా విచారణకు స్వీకరించింది. పలు పత్రికల్లో వరస కథనాలు రావడంతో ఈ మేరకు స్పందించింది. ఈ విషయంపై పత్రికల్లో వెలువడిన కథనాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. గతంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసులో హైకోర్టు న్యాయమూర్తి ఫోన్ ను సైతంట్యాప్ చేసినట్లు మాజీ అడిషినల్ ఎస్‌పి భుజంగరావు అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. వాటిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం సుమోటోగా స్వీకరించింది. మంగళవారం మధ్యాహ్నం ఈ పిటిషన్‌ను ధర్మాసనం విచారించనుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యా పింగ్ చేశారంటూ పత్రికల్లో వచ్చిన కథనాలపై హైకోర్టు స్పందించింది. ఈ కథనాలను పరిశీలించిన హైకోర్టు సు మోటో పిటిషన్ గా స్వీకరించింది. దీనిపై ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ టి వినోద్ కుమార్లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్ఐబిలో పనిచేసిన అడిషినల్ ఎస్‌పి భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలంలో టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంలో బిఆర్ఎస్ మంత్రి కెటిఆర్‌ను విమర్శించే ప్రతి రాజకీయ నాయకులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు భుజంగరావు వెల్లడించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఎస్ఐబి మాజీ చీఫ్ టి ప్రభాకర్రావు సూచనలతో మేకల తిరుపతన్న, డి.ప్రణీత్‌రావు, టాస్క్ ఫోర్సు మాజీ డిసిపి జి రాధాకిషన్ లు ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కథనాలు ప్రచురిత మయ్యాయి. ఉగ్రవాదుల ఆచూకీ నిమిత్తం వినియోగించే పరికరాల

మిగతా 5లో..

# పకడ్బందీ ఏర్పాట్లతో కౌంటింగ్‌కు రెడీ





**ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం..**

**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్తా మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రేపు 4వ తేదీ జరగనున్న మెదక్ పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్,రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం బివి.ఆర్.ఐటి కళాశాలలో,ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని కౌంటింగ్ అబ్జర్వర్, పటాన్చెరు, సంగారెడ్డి కౌంటింగ్ అబ్జర్వర్ ప్రజాపతి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, సంబంధిత ఏ.ఈఆర్వోలతో లతో కలసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆచరాత్మకమైన శిక్షణను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.మొత్తానికి ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు 8 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుందని.కౌంటింగ్ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని,మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను బి. వి. ఆర్. ఐ టి కాలేజ్ నర్సాపూర్ లో,సంగారెడ్డి పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని,పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ బవరైట్ ఆడిటోరియం లో ఉంటుందన్నారు.ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని,కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధి లోని మెదక్ 14 టేబుల్స్,20 రౌండ్ లు,నర్సాపూర్ 14 టేబుల్స్ -22 రౌండ్స్,సిద్దిపేట్ 14 టేబుల్స్-20 రౌండ్లు,దుబ్బాక-14 టేబుల్స్ 19,రౌండ్స్,గజ్వేల్ -15 టేబుల్స్ ,22 రౌండ్స్, పటాన్ చెరు-18 టేబుల్స్,23 రౌండ్స్,సంగారెడ్డి 14 టేబుల్స్ ,21 రౌండ్స్,పోస్టల్ బ్యాలెట్ 18 టేబుల్స్,2 రౌండ్స్,పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, సంబంధిత కౌంటింగ్ నిర్వహణలో పాల్గొనే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యను అందించాలి

**సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి**

**ఘనంగా ఎథిక్ అకాడమీ పాఠశాల ప్రారంభం**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యాలయాలు దేవాలయాల లాంటావని, అవి లాభాపేక్ష లేకుండా కొంత సేవా భావంతో ఉండి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం బి సంజీవ్ రెడ్డి కోరారు.జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో గల ఎథిక్ అకాడమీ ద ఎలిమెంటరీ పాఠశాలను ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యా సంస్థలు కొంత సేవాభావంతో విద్యార్థులకు విద్యను అందించగలిగితే విద్యార్థులు విద్యలో రాణించి, తమ లక్ష్యాలను నెరవేర్చుకునటానికి దోహదపడుతాయన్నారు.అన్నింటికన్నా ఉన్నతమైన దానం విద్యాదానమని తెలిపారు.పిల్లలకు నూతన విధానాలలో ఎలా విద్యను నేర్పాలో వివరిస్తూ, వాటి అవసరాలను సూచించారు.ఈకార్యక్రమానికి గౌరవ అతిథులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,డాక్టర్ రమణ,డాక్టర్ ఎన్ మల్లేష్,మెడికల్ అసోసిషన్ అధ్యక్షుడు టి సుధాకర్ లు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి రెడ్డి, ఉపాధ్యాయులు,మంచిర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు,జన్మభూమినగర్ అధ్యక్షుడు, కార్యదర్శి,పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జారీ చేస్తున్న అ బా కార్డులు

**సూపరిండెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ప్రతి ఒకరికి ఆబా కార్డుల జారీ ప్రక్రియ మూడు నెలల నుంచి కొనసాగుతుంది అని బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి.శ్రీనివాస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఒక మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో కాకుండా,ఏరియా ఆసుపత్రిలో కూడా ఈ కార్డు ద్వారా వైద్యం పొందవచ్చు.ముఖ్యంగా రోగులు క్యూ లైన్ లో నిలబడక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,వైద్యశాఖ రోగులకు ఆభా కార్డుల జారీ చేపట్టింది. ఎప్పుడైనా,ఎక్కడైనా,ఈ కార్డును తీసుకువెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చూపిస్తే రోగికి ఏ వ్యాధి ఉంది.ఎలాంటి వైద్య సేవలు అందించాలి.అన్న విషయాలు బయట పడతాయి.ఒకసారి ఆధార్ కార్డుతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆబా కార్డును పొందాలని సూపరిండెంట్ డాక్టర్ పి శ్రీనివాస్ ప్రసాద్ సూచించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఎల్ఈడి స్క్రీన్ మధ్యమం

**పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ప్రత్యేక ప్రసారం....**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎల్ఈడి స్క్రీన్ మాధ్యమం ద్వారా పార్లమెంట్ ఎన్నికల ప్రత్యేక ప్రసారాన్ని నిర్వహించనున్నట్లు బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్, సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ఆసక్తి కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ప్రత్యేక ప్రసారాన్ని వీక్షించడానికి విచ్చేసిన పట్టణ ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు సైతం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆవిర్భావ వేడుకల్లో అలరించిన ఆరాధ్య నృత్య బృందం

**అభినందించిన సింగరేణి అధికారులు**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పట్టణానికి చెందిన టాలెంట్ డాన్స్ అకాడమీ సునార్కార్ ఆరాధ్య బృందం ప్రదర్శించిన వెస్టన్, సినిమా నృత్యం వీక్షకులను విశేషంగా అలరించింది. ఈసందర్భంగా సింగరేణి ఏరియా జిఎం ఎ మనోహర్, సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తదితరులు టాలెంట్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ మాస్టర్ సునార్కార్ రాంబాబు ను, ఆరాధ్య నృత్య బృందాన్ని అభినందించి, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, కళాకారులను ప్రోత్సహించడంలో సింగరేణి ఎప్పుడు ముందుంటుందని, సింగరేణి ప్రాంతంలో కళాకారులకు కొదవ లేదని తెలిపారు.

## మెతుకు కోసం బతుకు పోరాటం



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె మెతుకు కోసం బతుకు పోరాటం చేస్తున్న పెద్దమ్మల గుడి వాసులు. మండల కేంద్రం లోని గత మూడు తరాలుగా జీవనం సాగిస్తున్నారు. కుల వృత్తి ఆధారం తో తాతల నాటి నుంచి నేటి వరకు .ఇంద్ర జాలం తో బతుకు తెరువు కోసం తెలంగాణ ఆంధ్రా ప్రాంతాల తో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళి. వలస జీవనం తో బతుకు బండిని నడుపుతున్నారు. సుమారుగా. నలభై కుటుంబాలకు చెందిన వారు నిత్యం వలస పక్షుల.వలె బతుకు కోసం సంచార జీవులు గా భిక్షాటన చేస్తు డేరాలలో నివాసం ఉంటున్న.వీరి దీనా గాధ ఇప్పటికీ ఎవ్వరికీ పట్టడం లేదు, ఉమ్మడి రాష్ట్రం లో సైతం.తగిన గుర్తింపు లేక వారి జీవన విధానం లో మార్పు చోటు చేసుకోవడం లేదని పలువురు చర్చించు కుంటున్నారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి పదేండ్లు. గడిసిన నేటికీ పెద్దమ్మ ల గుడి వాసుల బతుకుల్లో మార్పు జరగడం లేదని. కేవలం ఎన్నికల సమయం లో,ఓట్లు వేసే వారిగానే చూస్తున్నారని.అనేక కుటుంబాలకు.రేషన్ కార్డులు లేవని ఇల్లు.కట్టు కోవడానికి బట్ట.కనీస అవసరాలు కూడా అందని దీనమైన జీవనం సాగిస్తున్నారని ,వలస జీవనం తో తమ పిల్లలకు చదువుకునే అవకాశం కూడా లేదని.ఏళ్ల మీద లెక్క పెట్టేంత మంది పిల్లలు చదువు కోవడం లేదని ఆవేదన చెందుతున్నారు, పెద్దమ్మ కాలనీలో.చినిగిన పాత బట్టలతో ఎదురు బొంగులతో డేరాలు ఏర్పాటు చేసుకొని కారు చీకట్లో ఈగలు దోమలతో దోస్తీ చేసి. నిత్యం రోగాల బారిన పడి జీవితం అరణ్య రోదన తో బిక్కు బిక్కు మంటూ త్రాగు నేటికీ కొరత.కనీస మరుగు దొడ్లు నిర్మాణం చేసుకోలేని. దయనీయ స్థితి లోకి.నెట్టి వేయబడ్డ బతుకులకు భరోసా ఇచ్చేనాథుడే లేదని ఎదురు చూస్తున్న.తీరుకు గడిసిన పది సంవత్సరాల పాలన కు నిదర్శనం.మండల కేంద్రంలో ఉన్నప్పటికీ.ఎక్కడో మారు మూల ప్రాంతాలలో ఉన్నట్లు అనాగరిక జీవితం గడుపుతున్న .వారిని చూస్తే అగమ్య గోచరం గా ఉన్న జీవితాల్లో వెలుగులు ఎన్నటికీ చూడాల్సి వస్తుందో. వేచి చూడాలి మరి,

## పేద ప్రజలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిరుపేదలకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. పట్టణంలోని 3వ జోన్ కు చెందిన ఆటో డ్రైవర్ ఖలీల్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దహన సంస్కారాలకు ప్రజాసేవ సొసైటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన 5 వేల రూపాయల నగదును ఖలీమ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమోద్దీన్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే, ఏదో ఒక రూపంలో వారికి సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు ఎండి జావిద్ పాషా, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన మదిరే శ్యాంసుందర్ (30) యువకుడు మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్యామ్చుందర్ ఉదయం కాలకృత్యాలు తీర్చు కునేందుకు తన ఇంటి పై గల బాత్రూంలోకి వెళ్లి, బయటకు రాక పోవడంతో,కుటుంబ సభ్యులు బాత్రూం తలుపు పగల గొట్టి చూడగా, శ్యాంసుందర్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని, వెంటనే 108 కాల్ చేయగా,108 సిబ్బందికి పరి శీలించి, శ్యాంసుందర్ చనిపోయినట్లు తెలిపారన్నారు.ఈ మేరకు మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మరణాన్ని గల కారణాలు చేసుకోవడానికి మృత దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. వైద్యుల నివేదిక దర్యాప్తు పూర్తి చేస్తామన్నారు.

## ఖలీల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు






టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఖలీల్ సోమవారం అనా రోగ్యంతో మృతి చెందగా, పట్టణంలోని 3వ జోన్ లోని ఆయన నివాసంలో ఆయన భౌతిక కాయానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి,నివాళులు అర్పించి, ఖలీల్ కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అదే విధంగా పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయ కుడు చోటు మియా తల్లి ఇటీవల మృతి చెందగా, చోటుమియా కుటుంబ సభ్యులను పరా మర్శించారు.ఈ కార్య క్రమంలో టిపిసిసి సభ్యుడు నూకల రమేష్, నాయకులు సోత్కు సుదర్శన్, రేవెల్లి శ్రీకాంత్, నేరువట్ల శ్రీనివాస్,గడ్డం రజిని,కనకం రాజు,ఎండి జమీల్,ఎండి సుకూర్,గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం పూర్తి చేశారు. ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, లలిత్ కుమార్ ల సమక్షంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ జరిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్లను జూన్ 04వ తేదీన డిచ్పల్లిలోని సీఎంసీ కళాశాలలో లెక్కించనున్నారు. ఈ మేరకు కౌంటింగ్ సిబ్బందిని సెకండ్ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం ఖరారు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ ద్వారా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొంటున్న మైక్రో అబ్జర్వర్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపుపై శిక్షణ తరగతులు సైతం నిర్వహించారు. కౌంటింగ్ సందర్భంగా నిర్వర్తించాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకు మూడవ విడత ర్యాండమైజెషన్ పూర్తయిన మీదట ఆ జాబితా ఆధారంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆర్మూర్, బోధన్, బాల్కొండ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజవర్గంలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోల్ అయిన ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ, ఈవీఎం ఓట్ల కౌంటింగ్ కోసం 448 మందిని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం 70 మందిని కలుపుకుని మొత్తం 558 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు. వీరిలో 180 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 190 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 188 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజెషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్ఐసీ అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రొటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ఖలిల్వాడిలో గల అమృత సిటీ స్కాన్ సెంటర్ వద్ద గోశాల కమిటీ నిజామాబాద్ సహకారంతో ప్రజల దాహార్తి తీర్చడానికి శ్రేష్టమైన ఆవుపాల మజ్జిగను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుమారు 400కు పైగా జనాలు మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జితేంద్ర మాలాని, జ్ఞాన ప్రకాష్, జుగల్ జాజు, ఇందూరి శ్రీనివాస్, పార్సి రాజేశ్వర్,డాక్టర్ జలగం తిరుపతిరావు, మధుసూదన్, డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ సెంటర్ గా డిచ్పల్లి సిఎంసి**

**ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తాగులేకుండా పకడ్బందీ చర్యలు**

**పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం స్పెషల్ కౌంటింగ్ హాల్**

**15 రౌండ్లుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ, మధ్యాహ్నం 3 లోగా పూర్తయ్యే అవకాశం**

**కౌంటింగ్ కోసం 448 మంది తోపాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం 70 మందితో కలిపి మొత్తం 558 మంది సిబ్బంది**

**కౌంటింగ్ సెంటర్ చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిచ్పల్లి మండలం నడిపల్లిలో గల సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నామన్నారు. గత 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సైతం ఇక్కడే జరిగిందని అన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లను జగిత్యాలలో లెక్కించగా, ఈసారి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ను ఒకే చోట సీ.ఎం.సీలోనే నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మంగళవారం ఉదయం 5 గంటలకు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ విడత రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితాను అనుసరిస్తూ సిబ్బందిని కేటాయిస్తామని అన్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 7 కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కూడా ప్రత్యేకంగా కౌంటింగ్ హాల్ నెలకొల్పామని తెలిపారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం 20 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేయగా, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల కౌంటింగ్ కోసం 18 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు.

అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కై 10 టేబుళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని, మధ్యాహ్నం 3 గంటలకు కౌంటింగ్ పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని వివరించారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోల్ అయిన ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ, ఈవీఎం ఓట్ల కౌంటింగ్ కోసం 448 మందిని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం 70 మందిని కలుపుకుని మొత్తం 558 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు. వీరిలో 180 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 190 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 188 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం ల ఓట్లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా, ఒక్కో రౌండ్ వారీగా లెక్కిస్తూ, ఫలితాలను వెల్లడిస్తామని, మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్లను కలుపుతూ పార్లమెంటు నియోజకవర్గం వారీగా కూడా ఫలితాలను ప్రకటిస్తామని అన్నారు. కాగా, అభ్యర్థులు, వారి తరపున ఏజెంట్లు ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ సెంటర్ వద్దకు రావాలని కలెక్టర్ సూచించారు. తాము జారీ చేసిన ఎంట్రీ పాసులతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే, కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యాక ఏజెంట్ల మార్పునకు అవకాశం ఉండదని అన్నారు. పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించడం జరుగుతుంద న్నారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను పూర్తి చేశామని, సిబ్బందికి అల్పాహారం, భోజనాలను కూడా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామ న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రం చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

# మెతుకు కోసం బతుకు పోరాటం



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మెతుకు కోసం బతుకు పోరాటం చేస్తున్న పెద్దమ్మల గుడి వాసులు మండల కేంద్రం లోని గత మూడు తరాలుగా జీవనం సాగిస్తున్నారు. కుల వృత్తి ఆధారం తో తాతల నాటి నుంచి నేటి వరకు ఇంద్ర జాలం తో బతుకు తెరువు కోసం తెలంగాణ ఆంధ్రా ప్రాంతాల తో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళి వలస జీవనం తో బతుకు బండిని నడుపుతున్నారు. సుమారుగా నలభై కుటుంబాలకు చెందిన వారు నిత్యం వలస పక్షుల వలె బతుకు కోసం సంచార జీవులు గా భిక్షాటన చేస్తు డేరాలలో నివాసం ఉంటున్న వీరి దీనా గాధ ఇప్పటికీ ఎవ్వరికీ పట్టడం లేదు, ఉమ్మడి రాష్ట్రం లో సైతం తగిన గుర్తింపు లేక వారి జీవన విధానం లో మార్పు చోటు చేసుకోవడం లేదని పలువురు చర్చించు కుంటున్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి పదేండ్లు గడిసిన నేటికీ పెద్దమ్మ ల గుడి వాసుల బతుకుల్లో మార్పు జరగడం లేదని. కేవలం ఎన్నికల సమయం లో ఓట్లు వేసే వారిగానే చూస్తున్నారని అనేక కుటుంబాలకు. రేషన్ కార్డులు లేవని ఉండటానికి ఇల్లు కట్టు కోవడానికి బట్ట కనీస అవసరాలు కూడా అందని దీనమైన జీవనం సాగిస్తున్నారని, వలస జీవనం తో తమ పిల్లలకు చదువుకునే అవకాశం కూడా లేదని ఏళ్ల మీద లెక్క పెట్టేంత మంది పిల్లలు చదువు కోవడం లేదని ఆవేదన చెందుతున్నారు, పెద్దమ్మ కాలనీలో చినిగిన పాత బట్టలతో ఎదురు బొంగులతో డేరాలు ఏర్పాటు చేసుకొని కారు చీకట్లో ఈగలు దోమలతో దోస్తీ చేసి. నిత్యం రోగాల బారిన పడి జీవితం అరణ్య రోదన తో బిక్కు బిక్కు మంటూ త్రాగు నేటికీ కొరత కనీస మరుగు దొడ్ల నిర్మాణం చేసుకోలేని. దయనీయ స్థితి లోకి. నెట్టి వేయబడ్డ బతుకులకు భరోసా ఇచ్చేనాథుడే లేదని ఎదురు చూస్తున్న .తీరుకు గడిసిన పది సంవత్సరాల పాలన కు నిదర్శనం. మండల కేంద్రంలో ఉన్నప్పటికీ ఎక్కడో మారు మూల ప్రాంతాలలో ఉన్నట్లు అనాగరిక జీవితం గడుపుతున్న .వారిని చూస్తే అగమ్య గోచరం గా ఉన్న జీవితాల్లో వెలుగులు ఎన్నటికీ చూడాల్సి వస్తుందో వేచి చూడాలి మరి,

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ముగింపు

**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు గణేష్ బిగాల, బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ముగింపు వేడుకలు సోమవారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నిజామాబాద్ రూరల్ మాజీ బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై జాతీయ పతాకాన్ని, పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ చరిత్ర ఆనవాళ్లు లేకుండా చేసేందుకు రాజముద్రను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా కాకతీయుల తోరణం, చార్మినార్ ను తొలగించడం తెలంగాణ ప్రజల్ని అవమానించినట్లేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా ఉన్న ప్రేమ పాలన మీద లేదని అన్నారు. ఉంటే రైతుల గురించి ఆలోచించేవాడని తెలిపారు. ఇప్పటివరకు రైతుబంధు, భరోసా ఇవ్వకుండా రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలువనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతు కిరణ్, సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బాజిరెడ్డి జగన్మోహన్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, రామ్ కిషన్ రావు, ఎనగందుల మురళి, చింత మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపి ఆర్ఎంపి క్లినిక్‌లను తనిఖీ చేసిన వైద్య సిబ్బంది





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో గల పీఎంపీ, ఆర్ఎంపి ప్రైవేటు క్లినిక్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ ఆదేశాలను మేరకు సోమవారం ఎడపల్లి మండల వైద్య శాఖ అధికారులు తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సేకరించిన వివరాల ప్రకారం గ్రామాలలో కొనసాగుతున్న ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్ ల వివరాలను ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది సేకరించారు. ఆర్ఎంపి, పిఎంపిల విద్యార్హతలను, వారివద్దకు వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో డెంగ్యూ,మలేరియా, టీబి, కేసులను ఆర్ఎంపి పిఎంపిలు వైద్యం చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆరాతీశారు. ఇలాంటి కేసులు ఆర్ఎంపి, పిఎంపీల వద్దకు వస్తే చికిత్స చేయకుండా మండల కేంద్రంలోని పిహెచ్సి లకు పంపాలని సూచించారు. గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపిలు, పిఎంపీలు వైద్య సేవలం దిస్తున్న కేంద్రాలకు క్లినిక్ లని దవాఖానలని పేర్లు పెట్టకుండా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే బోర్డులు పెట్టుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బంది తనిఖీలలో అనేక మంది ఆర్ఎంపిలు ప్రథమ చికిత్సకు బదులు క్లినిక్ లలో బెడ్లు వేసి సెలైన్ బాటిళ్లు ఎక్కిస్తు న్నట్లుగా గుర్తించారు. ఆర్ఎంపిలు, పిఎంపిలు ఏకంగా మెడికల్ షాపుల మాదిరిగా మందుల స్టాక్ మెంటేన్ చేస్తూ మందులను విక్రయిస్తున్నట్లు వైద్య శాఖ సిబ్బంది గుర్తించారు. జనరిక్ మందులు తెచ్చి నాలుగు రెట్లు ఎక్కువకు విక్రయిస్తున్నట్టుగా తేలినట్లు వైద్యారోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయాలన్నింటిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు నివేదిక పంపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ శాహిస్తా ఫిర్ దౌస్, సూపర్ వైజర్లు దేవేందర్, రాజేశ్వర్, పలు గ్రామాల వైద్య సిబ్బంది, ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌంటింగ్ ఏజెంట్లకు దిశా నిర్దేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల లెక్కింపు నకు సంబంధించి డిచ్పల్లిలోని కేఎన్ఆర్ గార్డెన్లో కౌంటింగ్ కు వెళ్లే కౌంటింగ్ ఏజెంట్లకు అక్కడ నిర్వహించాల్సిన విధి విధానాల గురించి జాగ్రత్తల గురించి వివరించడానికి క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్ లు నిర్వర్తించాల్సిన విది విధానాలు, జాగ్రత్తలను గురించి ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా మానాల మోహన్ రెడ్డి పుస్తక రూపంలో ముద్రించిన తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ గేయ పుస్తకాలను గ్రామ గ్రామాన పంపిణీ చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహిర్ బిన్ హందన్, మాజీ ఎమ్మెల్సీ అరికేల నర్సారెడ్డి, ఆకుల లలిత, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, ఆర్మూర్ ఇన్చార్జి వినయ్ రెడ్డి, ముప్ప గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

**ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి కిరణ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కిరణ్ పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సంఘం లో మంచిర్యాల, కరీంనగర్ జిల్లా నుంచి విద్యార్థి నాయకులు అల్లి సాగర్,క్రాంతి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ కేంద్రంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ అఖిల భారత విద్యార్థి సంఘం విద్యార్థి సంఘంలో చేరిక జరిగాయి. ఈ అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## బాధ్యతలు చేపట్టిన డీఎస్ఓ పద్మ

**సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిగా సి.పద్మ,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ గా జి.రాజేందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇదివరకు ఇక్కడ డీఎస్ఓ,డీఎంలుగా విధులు నిర్వర్తించిన చంద్రప్రకాష్, జగదీశ్ లపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసిన విషయం విదితమే.వీరి స్థానంలో డీఎస్ఓగా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటేషన్ పై డిప్యూటీ కమిషనర్ గా కొనసాగుతున్న సి. పద్మను నిజామాబాద్ ఇంచార్జ్ డీఎస్ఓగా నియమించారు.అలాగే మేడ్చల్ జిల్లా సివిల్ సప్లైస్ డీ.ఎంగా కొనసాగుతున్న జి. రాజేందర్ ను నిజామాబాద్ ఇంచార్జ్ డీ.ఎంగా నియమించారు.ఈ మేరకు ఇరువురు మంగళవారం నిజామాబాద్ కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ సిబ్బంది వారికి స్వాగతం పలుకుతూ ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## హెచ్.పీ గ్యాస్, ఇండియన్ గ్యాస్ కార్మికుల మద్దతు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత ఎనిమిది రోజులుగా నిజామాబాద్ లో సమ్మె చేస్తున్న హెచ్పి అనంత్ గ్యాస్, శేఖర్ గ్యాస్ ఏజెన్సీల సిలిండర్ డెలివరీ బాయ్ ల సమ్మెకు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్మికులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా కార్మికులుసమ్మె చేస్తున్నా యాజమాన్యం గాని కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం సరికాదన్నారు.ఆయిల్ కంపెనీ గైడ్లెన్స్ ప్రకారం ప్రతి సిలిండర్ డెలివరీ చార్జీలను చెల్లించమంటే చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవలసిన సివిల్ సప్లై అధికారులు, కార్మిక శాఖ అధికారులు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించటం లేదంటే యాజమాన్యాలకు, అధికారులకు ఏ రకమైన సంబంధాలు ఉన్నాయో అర్థమవుతుందన్నారు.జిల్లా అదన కలెక్టర్ ఆదేశాలిచ్చిన స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించని పక్షంలో ఏఐటీయూసీ గా జిల్లాలోని మిగతా ఏజెన్సీల కార్మికులను కూడగట్టి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. హనుమాన్లు,గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సాయన్న,కోశాధికారి రవి కుమార్,నాయకులు శివకుమార్,నయీమ్,గంగాధర,ప్రసాద్,రాజు,కార్మికులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
04-06-2023


# రేపటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం

**విధుల్లో పాల్గొనకపోతే శాఖ పరమైన చర్యలు**

**ఇంటర్ విద్యా అధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రంలో ఇంటర్ సప్లిమెంటరీ జవాబు పత్రాలు మూల్యాంకనం ఈనెల 5న బుధవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు. మొదటి స్పెల్ 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న సంస్కృతం,తెలుగు హిందీ, ఇంగ్లీషు, గణితము, పౌర శాస్త్రము, ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ ల మూల్యాంకనం ప్రారంభం కానుందని తెలిపారు.ఈ మూల్యాంకనంలో పాల్గొనాల్సిన అధ్యాపకులకు ఆయా కళాశాలల లాగిన్లలో నియామక పత్రాలను ఇంటర్ బోర్డు నిక్షిప్తం చేసిందని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీ కళాశాలలలో, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో, బిసి



రెసిడెన్షియల్ కళాశాలలో ఇతర అన్ని జూనియర్ కళాశాలలో వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు మూల్యాంకన విధులు కేటాయించబడిన అధ్యాపకులను తమ విధుల నుండి 4వ తేదీన రిలీవ్ చేసి మూల్యాంకన కేంద్రంలో పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. మూల్యాంకన విధులకు అధ్యాపకులను రిలీవ్ చేయని ప్రిన్సిపాల్ ల పై, రిలీవ్ చేసినా విధులలో పాల్గొనని అధ్యాపకులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి ఇంటర్ బోర్డు సిద్ధంగా ఉందని రవికుమార్ తెలియజేశారు.కావున అధ్యాపకులు అందరూ తమకు కేటాయించిన మూల్యాంకన సబ్జెక్టుల లో బుధవారం ఉదయం సరిగ్గా పది గంటలకు రిపోర్టు చేయాలని ఆదేశించారు. రెండవ స్పెల్ 7వ తేదీన శుక్రవారం బొటని, జూవలోజి, కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ మూల్యాంకనం ప్రారంభం కానుందని అన్ని కళాశాలల్లో అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు.మూల్యాంకనం విధులలో పాల్గొనని అధ్యాపకుల విషయంలో ఇంటర్ బోర్డు గతంలో జరిమానాలు విధించిన విషయం తెలిసిందేనని,కావున ప్రతి ఒక్కరూ మూల్యాంకన విధుల్లో పాల్గొనాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమర్ ఆదేశించారు. ఇంటర్ సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్, ఒకేషనల్ అన్ని సబ్జెక్టు ల ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు. ప్రాక్టికల్ పరీక్షలు అన్ని కూడా జిల్లా కేంద్రం లోని నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఈ విషయమై కల్పించి జిల్లా కేంద్రంలో ప్రాక్టికల్ పరీక్షలకు హాల్ టికెట్ లు ఇచ్చి పంపాలని ఆదేశించారు.

## తెలంగాణ ప్రభుత్వం రాజముద్రను ఆమోదించాలని డి.ఎస్.పి ప్రతిపాదన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి పాదించిన నమూనా చిహ్నం(రాజముద్ర)ఆమోదించాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ప్రభుత్వ చిహ్నం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడాన్ని గమనించామని,దీన్ని ధర్మసమాజ్ పార్టీగా మేము స్వాగ తిస్తున్నామన్నారు.వివిధ పార్టీల నుంచి,సంస్థల నుంచి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలుసుకున్నామన్నారు.అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుంచి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నామని తెలిపారు.ప్రతి పాదిస్తున్న ఈ చిహ్నంలో ని గొప్పతనం ఏమిటంటే.ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీని,దాని నుంచి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ని ఈ చిహ్నంలో ఉంచామన్నారు.ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం,అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గం పై అణగారిన వర్గాల రాజ్యం కోసం,హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న,సర్దార్ సర్వాయి పాపన్న,సమ్మక్క సారలక్కల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచామన్నారు. ఈ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావనని,పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని,భావి తరాల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అవుతుందన్నారు.తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అవుతుందన్నారు.కాబట్టి ఈ చిహ్నాన్ని తమ ముందు(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు)ధర్మ సమాజ్ పార్టీగా మేము ప్రతిపాదిస్తున్నాం అన్నారు.దీన్ని ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమానత్వ భావన ఉందని తెలియజేయండని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కండెల సుమన్,జిల్లా నాయకులు ప్రేమ్, మహి పాల్, స్వామి, వివిధ మండలాల అధ్యక్షులు మహేష్ (జక్రాంపల్లి), శ్రీకాంత్(నందిపేట్),సాగర్(జిల్లా ఇంచార్జ్),పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాచకొండ డిసిపి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజిన్ అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ అభ్యర్థుల కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగే, రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర సుమారు పరిశీలించారు. అదేవిధంగా ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, ఎం.డి.ఎజ్తబా హుస్సేన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే సమక్షంలో రేపు 4 వ తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవిఎం, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బందిని రాండమైజేషన్ ప్రక్రియల ద్వారా కేటాయించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. జగన్మోహన్ ప్రసాద్ ఉన్నారు.

## జాయింట్ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌పై ఏసీబీ అధికారుల దాడి

**డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నారు. ఇటీవల సబ్ రిజిస్టర్ సురేందర్ నాయక్ అక్రమ లేఔట్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఆరోపణలు అందుకున్న ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. సొమ్ము ముట్ట చెప్పిన వారికి ఏ పనైనా అవలీలగా పూర్తి చేస్తున్న సబ్ రిజిస్టర్ పై సూర్యాపేట కు చెందిన మేక వెంకన్న అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. తన కూతురుకు ఇచ్చిన 800 గజాల స్థలం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు 4 నెలలుగా తిప్పుకుంటున్నారు. పెద్ద మొత్తంలో సొమ్ము డిమాండ్ చేయడంతో సదరు బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. డాక్యుమెంట్ రైటర్ల ద్వారా డబ్బు తీసుకున్న రిజిస్ట్రార్ పని చేయకుండా కాలం గడుపుతూ ఇంకా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. భాధితుడు మేక వెంకన్న నుంచి 90 వేల 200 వందల రూపాయలను డాక్యుమెంట్ రైటర్లు కల్లురు శ్రీనివాస్ , తంగేళ్ల వెంకట రెడ్డి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు రిజిస్టర్ కార్యాలయంలో ఆకస్మిక



తనిఖీలు చేపట్టిన అధికారులు డాక్యుమెంట్ రైటర్లు కల్లూరి శ్రీనివాసు , తంగెళ్ల వెంకట రెడ్డి ని అదుపులోకి తీసుకున్నారు. కార్యలయంలోని మొత్తం ఫైళ్లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు వాటిపై సమగ్ర విచారణ తర్వాత సబ్ రిజిస్టర్ 99200 సబ రిజిస్టర్ సుందర్ నాయక్ సురేందర్ నాయక్ ఎటు ఎటు కొల్లూరు శ్రీనివాస్ రెడ్డి 3 తంగెళ్ల వెంకటరెడ్డి అదుపులోకి తీసుకున్నారు.

## సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కోట గోపి**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



జూన్ 6,7 తేదీలలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరుగు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నాంధున రైతులకు ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాళ శంకర్ రెడ్డి,మండల నాయకులు తాటి విజయమ్మ అంతయ్య,జొగునురి దేవరాజ్, ముత్తయ్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిది రాజకీయ వ్యభిచారం



- **రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తొమ్మిది ఎంపీ స్థానాలను గెల్చుకోనున్నది**
- **దేశవ్యాప్తంగా మోడీ మీడియా వెల్లడిస్తున్న ఎగ్జిట్ పోల్స్ గుజరాత్ షేర్ మార్కెట్ ను తలపిస్తున్నాయి**
- **కెసిఆర్ తన కూతురి బెయిల్ కోసం బిజెపితో రాజీపడ్డాడు**
- **భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తొమ్మిది స్థానాలలో విజయం సాధించబోనున్నదని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సీనియర్ నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన ఎన్నికల సభల్లో ప్రజలకు వివరించకుండా కేవలం మత ప్రాతిపదికన రాజకీయాలు చేస్తూ ఓట్లు దండుకోవాలని భారతీయ జనతా పార్టీ యోచించిందని అన్నారు. వారికి వత్తాసు పలికే మోడీ మీడియా వెల్లడిస్తున్న ఎగ్జిట్ పోల్స్ గుజరాత్ షేర్ మార్కెట్ను తలపిస్తుందని ఆయన ఏద్దవా చేశారు. మోడీ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల పోయే ముందు కనీసం పార్టీ మేనిఫెస్టోను ప్రకటించకుండా శ్రీరాముడు, మతం, పుస్తెలతాడు, చేపల కూర, తదితర అసందర్భ అంశాలతో ప్రచారం చేసి కుల మతాల మధ్య ఉద్రిక్త వాతావరణం కల్పిస్తూ పబ్బం కట్టుకోవాలని చూశారే తప్ప, తమ హాయంలో యువత కోసం ఉపాధి కల్పన, నిత్యావసర వస్తువుల నియంత్రణ తదితర అంశాలను ప్రస్తావించలేదని ఆయన నిశితంగా విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజల విశ్వాసం పొందిన దేశ మీడియా సంస్థలు కూడా గోడి మీడియాగా మారి దేశ ప్రజల్లో లేనిపోని భ్రమలను, అపోహలను కల్పించేందుకు ఎగ్జిట్ పోల్స్ పేరిట విస్తృతంగా ప్రచారం చేస్తూ పబ్బం కట్టుకట్టుకుంటున్నాయని చామలా కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అయినప్పటికీ విజ్ఞులైన దేశ ప్రజలు తన వజ్రాయుధం లాంటి ఓటుతో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు బుద్ధి చెప్పి సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోబోతున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్త పరిచారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాల్గొనమని ఆహ్వానం పంపితే ఆయన 25 పేజీల ఉత్తరని రాశారే తప్ప ఆహ్వానం మన్నించి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొని రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకోలేదని చామల విమర్శించారు.

లిక్కర్ స్కామ్ లో ఉక్కిరి బిక్కిరి అవుతున్న తన కూతురి బెయిల్ కోసం బిజెపితో కెసిఆర్ కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందంలో భాగంగా పార్లమెంటు ఎన్నికల్లో బలహీనమైన వ్యక్తులను బరిలో ఉంచి తన ఓటు బ్యాంకు ను రహస్యంగా బిజెపికి బదిలీ చేశారని ఆయన అరపించారు. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు బిజెపి లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకున్నదని ఆయన ఆరోపించారు. అందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బిజెపి అభ్యర్థికి పరోక్షంగా మద్దతు పలికిందని ఆయన ఆరోపించారు. భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ అర్ధాంతరంగా ప్రచారం చేయకుండా వెళ్లిపోవడం అందుకు నిదర్శనం అని ఆయన గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల ప్రజలు విజ్ఞులని, పోరాటపడిన కలిగిన వారని, బి ఆర్ ఎస్, బిజెపిలు కలిసి ఎన్ని కుయుక్తులు పన్నిన స్వల్ప మెజార్టీతోనైనా తన విజయం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. అంతేకాక దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూటమి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తపరిచారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి, సైదయ్య బాబు, బాల లక్ష్మి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేష్, అతహర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డ్రగ్స్ పట్టివేత

నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 16గ్రాముల కొకైన్, 4.1 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ా%బాలానగర్ ఎక్సైజ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూకట్‌పల్లి వడ్డపల్లి ఎన్‌క్లేవ్ వద్ద ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 4.1 గ్రాముల ఎండిఏంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. షేక్ ఫరూక్ అనే యువకుడు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన సిఐ శ్రీధర్, ఎస్సై రఘు, సిబ్బంది మాటువేసి ఉన్నారు. నిందితుడు అక్కడికి వచ్చి డ్రగ్స్ విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఎడిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని షేక్ ఫరూక్‌ను అరెస్టు చేసి జెఎఫ్‌సిఎం కోర్టు ముందు హాజరుపరిచారు. షేక్‌ఫరూక్ చెన్నైలో ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీని నుంచి బయటపడేందుకు స్నేహితుల సలహా మేరకు తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ వేశారు. బెంగళూరులో తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకుని వచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. గ్రాము ఎండిఎంఎను రూ. 12 వేల చొప్పున విక్రయిస్తున్నాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎండిఎంఏ డ్రగ్స్ విలువ రూ. 50,000 ఉంటుంది. హెడ్‌కానిస్టేబుళ్లు లేఖాసింగ్, అలీం, కానిస్టేబుల్ కార్తీక్, రాజేష్, వికాస్ పాల్గన్నారు.

### ఫిలింనగర్‌లో

కొకైన్ విక్రయిస్తుండగా నైజీరియా దేశానికి చెందిన వ్యక్తిని ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 16గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. నైజీరియా దేశానికి చెందిన ఒకోరియా కాస్మోస్ అలియాస్ ఆండీ ఇండియాకు వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. గోవా, ముంబాయి తదితర ప్రాంతాల నుంచి కొకైన్ కొనుగోలు చేసి తీసుకుని వచ్చి ఇక్కడ అవసరం ఉన్న వారికి విక్రయిస్తున్నాడు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
04-06-2023



# వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

**పది రోజులుగా అందులోనే డెడ్‌బాడీ**

**నాలుగు వార్డులకు అదే నీరు సరఫరా**


**నాటినుంచి అవే నీళ్లు తాగుతున్న జనం**

**నల్లగొండ జిల్లాకేంద్రంలో కలకలం**

**ప్రజల్లో ఏమవుతుందోనన్న భయం**

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**





టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

నాలుగు వార్డులు, 1,500కిపైగా ఇండ్లకు తాగునీటిని సరఫరా చేసే వాటర్‌ట్యాంక్‌లో కుళ్లిన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి మృతదేహం బయటపడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పది రోజుల క్రితమే ఆ వ్యక్తి చనిపోయినట్టు పోలీసులు అనుమాని స్తుండగా, అప్పటి నుంచి ఆ నీళ్లనే తాగుతున్న జనం ఏమవుతు ందోనని హడలిపోతున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సో మవారం ఉదయం వెలుగుచూసిన ఈ ఘటన కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక హనుమాన్‌నగర్‌కు చెందిన ఆవుల వంశీకృష్ణయాదవ్ (27) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మానసిక స్థితి సరిగా లేని వంశీకృష్ణ గత నెల 24 నుంచి కనిపించడం లేదంటూ స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదుచేశారు. మరోవైపు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే నీళ్లు దుర్వాసన వస్తుండడంతో 11వ వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదుచేశారు. సోమవారం మున్సిపల్ సిబ్బంది తో కలిసి ట్యాంకును పరిశీలించగా అందు లో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతుడిని కనిపించ కుండా పోయిన వంశీకృష్ణగా గుర్తించారు. ఆ ట్యాంక్ నుంచి పట్టణంలోని 11, 12, 27, 28 వార్డులకు తాగునీరు సరఫరా అవుతున్నది. రోజూ అదే నీటి ని తాగుతున్న ప్రజలు ఇప్పు డు ఏం జరుగుతుందోనన్న భయంతో వణికిపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది రోజుల తరబడి వాటర్‌ట్యాంక్‌లను తనిఖీ చేయకపోవ డం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు.

**కోతుల ఘటన మరువకముందే**

వంశీకృష్ణ కనిపించకుండా పోయిన రోజునే ట్యాంకులో పడి ఉ ండొచ్చని పోలీసులు అనుమానం వ్య క్తం చేస్తుండగా, మున్సిపల్ సిబ్బంది మాత్రం తాము మే 30నే ట్యాంక్‌ను శుభ్రం చేసినట్టు చెప్తున్నారు. ప్రతిరోజు వాటర్ లెవల్స్ చూసిన తర్వాతే నీటిని విడుదల చేస్తామని, తమకు మృతదేహం కనిపించలేదని పేర్కొన్నారు. మృతదేహాన్ని సోమవారమే గుర్తించినట్టు తెలిపారు. ఇటీవల నందికొండ మున్సిపాలిటీలో వాటర్ ట్యాంక్‌లో 30కిపైగా కోతులు మృతిచెందిన ఘటన మరువక ముందే నల్లగొండలో ఈ ఘటన చేసుకోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పాలిసెట్ లో మెరిసిన బిక్కనూర్ మండల విద్యార్థిని



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

సోమవారం విడుదలైన పాలీసెట్ బిక్కనూర్ మండల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన ఏనుగు సిరివెన్నెల అనే విద్యార్థిని, రాష్ట్రస్థాయిలో 222 ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కాగా విద్యార్థిని మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివింది. ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ విద్యార్థినిని అభినందించారు.

## సుమోటోగా ట్యాపింగ్ కేసు..

(మొదటి పేజీ తరువాయి)..




సాయంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ప్రతిపక్ష నేతలు ఉత్తమ్ కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతోపాటు న్యాయమూర్తుల వ్యక్తిగత జీవితాల గురించి వివరాలు సేకరిస్తారని భుజంగరావు వెల్లడించినట్లు పేర్కొన్నాయి. వీరితోపాటు విద్యార్థినేతలు, ప్రతిపక్ష నేతల కుటుంబాలు, జర్నలిస్టులపై నిఘా ఉ ంటుందని పేర్కొన్నాయి దుబ్బాక, హుజూర్‌నగర్, మునుగోడు ఉప ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో దీనిని ఉపయోగించినట్లు, బిఆర్ఎస్‌ను మూడో సారి అధికారంలోకి తీసుకురావడానికి తామంతా కృషి చేసినట్లు భుజంగరావు పేర్కొన్నారని, బిఆర్ఎస్ నేతల ఆదేశాలతో ప్రముఖ కంపెనీలు, వ్యక్తులకు చెందిన సివిల్ వివాదాలను సెటిల్ చేసినట్లు కథనాలు వచ్చాయి. ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతల డబ్బులను సైతం ఫోన్ ట్యాపింగ్ ద్వారా పట్టుకున్నట్లు భుజంగ రావు చెప్పినట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. భుజంగారావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న వాంగ్మూలాల ఆధారంగా పలు కథనాలు వచ్చాయి. పత్రికలో వచ్చిన కథనాలను పరిశీలించిన హైకోర్టు ఈ అంశాన్ని సుమోటో పిటిషన్‌గా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై మంగళవారం మధ్యాహ్నం సిజె ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

## వర్షాలొస్తున్నాయ్.. అప్రమత్తంగా ఉండండి

**అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో వారం రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులకు అవసరమైన పత్తి, జీలుగ విత్తనాలను అందుబాటులో ఉ ంచాలని ఆదేశించారు. సోమవారం విత్తనాలు, వానకాలం సీజన్ ప్రారంభంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులను సమన్వ యం చేసుకుంటూ రైతులకు ఇబ్బంది లేకుం డా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పచ్చిరొట్ట, పత్తి విత్తనాలను జిల్లాలకు సరఫరా చేశామని, వాటిని రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 84.53 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేయగా రైతులు 25.10 లక్షల ప్యాకెట్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. 97,109 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచగా రైతులు 84,412 క్వింటాళ్లను కొనుగోలు చేశారన్నారు. అనుమతి లేకుండా ప్రత్తి విత్తనాల ప్యాకెట్లు విక్రయిస్తున్న 33 మందిపై కేసులు పెట్టి రూ. 2 కోట్ల విలువగల 118.29 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## రుతుపవనాలు వచ్చేశాయ్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

మన వర్షాకాలం వచ్చేసింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించా యి. సోమవారం ఇవి దక్షణ తెలంగాణ జిల్లాల్లో చురు గ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండవ వా రంలో తెలంగాణలోకి ప్రవేశించాల్సిన రుతుపవనాలు ఈ ఏడాది వారం రోజులు ముందుగానే రాష్ట్రాన్ని తాకాయి. జూన్ 6న నైరుతి రుతుపవనాలు రాయలసీమ జిల్లాల మీదుగా తెలంగాణలోకి ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే వాతవరణం అన్ని వి ధాలుగా అనుకూలంగా ఉండటంతో అంతకంటే మూడు రోజులు ముందుగానే రుతుపనాలు ప్రవేశించాయి.గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సాధారణం కంటే అధికంగానే వర్షపాతం నమోదయ్యే అవకావశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ ఉత్తర తమిళనాడు తీరం వద్ద పశ్చిమ పరిసర నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం సోమవారం సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమైవుంది. దీని ప్రభావమూ రుతుపవనాల కదిలికన మరింత క్రియాశీలకం చేసిందని చెబుతున్నారు. రాగల 5రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. రాష్ట్రంలో మంగళవారం నాడు పలు చోట్ల ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉ రుములు , మెరుపులు గంటకు 50కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. రాష్ట్రంలో నిర్మల్ ,నిజామబాద్ , వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట్ ,జోగులాంబ గద్వాల, జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదిలాబాద్ ,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీనంగర్, పెద్దపల్లి , జయబంకర్ భూపాలపల్లి, ములుగు,భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చెల్ మల్కాజిగిరి , నాగర్‌కర్నూల్ , వనపర్తి తదితర జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్టంలోని పలు చోట్ల ఈ నెల 7వరకూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం రాష్ట్రంలో గరిష్టంగా జోగులాంబ గద్వాల జిల్లా బూర్దిపాడులో 28.5 మి.మి వర్షం కురిసింది.మరోవైపు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. గరిష్టంగా అదిలాబాద్ జిల్లా భోరాజ్‌లో 41.2డిగ్రీలు నమోదుకాగా, చాప్రాలలో 40.8,పెద్దపల్లి జిల్లా మంథనిలో 40డిగ్రీలు నమోదయ్యాయి.

## కూర్పు కుదిరేనా?

**బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై ఆసక్తి**

**జైస్వాల్, దూబెలలో ఒకరికే అవకాశం!**

**రేపు ఐర్లాండ్‌తో భారత్ తొలి పోరు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2021, 2022 ఎడిషన్లలో టీమ్ ఇండియా విఫలమైంది. 2021లో ఏకంగా గ్రూప్ దశలో నిష్క్రమించగా.. 2022లో సెమీఫైనల్స్‌లో పరాజయం చవిచూసింది. 2024 టీ20 ప్రపంచకప్ సవాల్‌కు టీమ్ ఇండియా అంత గొప్పగా సన్నద్ధమైనట్టు అనిపించదు. గత ప్రపంచకప్‌లో ఆడిన జట్టు, వ్యూహంతోనే మళ్లీ ఇప్పుడూ ఆడేందుకు సిద్ధమైన టీమ్ ఇండియా ఫలితం మాత్రం భిన్నంగా ఉండాలని కోరుకుంటుంది. 2022 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో ఇంగ్లాండ్‌తో ఆడిన భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఏడుగురిలో కనీసం ఐదుగురు ఇప్పుడున్న జట్టులోనూ ఉన్నారు. గాయంతో రవీంద్ర జడేజా దూరమైనా.. అక్షర్ పటేల్ ఆటతీరు జడేజా శైలి దాదాపుగా ఒకటే. 2024 టీ20 ప్రపంచకప్‌కు సిద్ధమయ్యేందుకు టీమ్ ఇండియా గత ఏడాదిన్నరగా వ్యూహాత్మంగా పెద్దగా శ్రమ పడినట్టు కనిపించదు. ఇతర జట్లు పొట్టి ఫార్మాట్‌లో వేగంగా మ్యాచ్‌ను గతిని మార్చగల కుర్రాళ్లకు అవకాశాలు కల్పిస్తుండగా.. భారత జట్టులో మాత్రం స్టార్‌డమ్ మేనియా నడుస్తోంది. అగ్ర క్రికెటర్లకే జట్టులో అగ్ర తాంబూలం అందించే సంప్రదాయం కొనసాగిస్తున్నారు. సెలక్షన్ కమిటీ, జట్టు మేనేజ్‌మెంట్, కెప్టెన్, కోచ్.. ఇలా అందరూ ప్రపంచకప్ ముంగిట నిద్ర లేచారు!.ఓ మూడు నెలల ముందు వరకు ప్రపంచకప్‌లో కెప్టెన్ ఎవరనే అంశం సైతం ఎవరికీ తెలియదు. ప్రపంచకప్ టైటిల్ వేటను గతంలో ప్రయత్నించిన వారే మరోసారి ఇప్పుడూ వేటాడుతున్నారు.

కూర్పు కీలకం : భారత క్రికెట్ సంస్థాగతంగా ఓ సమస్యను ఎదుర్కొంటుంది. స్టార్‌డమ్ ఎక్కువగా పెద్దపీట వేయటం భారత క్రికెట్‌కు చేటు చేస్తోంది. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్ జట్టులో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మతో జట్టుకు ఎంత లాభమో, అంతే నష్టం కూడా!. వన్డే ఫార్మాట్‌లో కోహ్లి, రోహిత్ విలువ వెలకట్టలేనిది. కానీ టీ20ల్లో మాత్రం వెటరన్ స్టార్స్ కాస్త వెనుకబడ్డారు. సంప్రదాయ బ్యాటింగ్ శైలి కారణంగానే 2016 సెమీఫైనల్లో వెస్టిండీస్ చేతిలో దెబ్బతిన్న విషయం ఇక్కడ మరిచిపోకూడదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ రూపంలో ముగ్గురు ఓపెనర్లు అందుబాటులో ఉన్నారు. విరాట్ కోహ్లి ఇటీవల ఐపీఎల్‌లో పరుగుల వరద పారించాడు. 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. రోహిత్ శర్మ ఎటాకింగ్ శైలి, అనుభవం తీసి పారేయలేం. రోహిత్, కోహ్లి ఓపెనర్లు వచ్చినప్పుడు.. లెఫ్ట్ ఆర్మ్ పేసర్లను ఎదుర్కొవటం తలనొప్పి కానుంది. ఇటీవల కోహ్లి కాస్త మెరుగైనా.. లెఫ్టార్మ్ పేసర్లపై ఎదురుదాడి చేసే పరిస్థితి లేదు. నాకౌట్ మ్యాచుల్లో అగ్ర జట్లు ఈ బలహీనతపై ఫోకస్ చేసేందుకు అవకాశం ఉంది. యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా తీసుకొస్తే.. రోహిత్ కుదురుకునేందుకు సమయం తీసుకోవచ్చు. జైస్వాల్ పవర్‌ప్లేతో ఎదురుదాడి చేస్తే.. ఆ తర్వాత రోహిత్ శర్మ మొదలుపెట్టవచ్చు. కానీ నం.3 బ్యాటర్‌గా విరాట్ కోహ్లి లేదా సూర్యకుమార్ యాదవ్ అనే అంశం మరో సమస్య. సూర్యకుమార్ యాదవ్ నాల్గో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే రిషబ్ పంత్ మరో స్థానం వెనక్కి వెళ్లాల్సి ఉ ంటుంది. రోహిత్, కోహ్లిలలో ఎవరో ఒకరు కనీసం పది ఓవర్ల పాటు క్రీజులో ఉండగలరు. దీంతో మిడిల్ ఆర్డర్, లోయర్ మిడిల్ ఆర్డర్ డెత్ ఓవర్లలో ఊచకోతకు అనువైన వాతావరణం ఏర్పడనుంది. రవీంద్ర జడేజా, శివం దూబె సైతం రేసులోనే నిలిచారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తుది జట్టులో ఖాయం. సూర్యకుమార్ యాదవ్‌ను ఫామ్‌తో సంబంధం లేకుండా టీ20 జట్టులో చేర్చవచ్చు. గ్రూప్ దశలో విఫలమైనా నాకౌట్‌లో సూర్య ప్రభావం ఊహించని స్థాయిలో ఉంటుంది.

## నమీబియా సూపర్ విక్టరీ




టి20 ప్రపంచకప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో నమీబియా సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నమీబియా 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 109 పరుగులు మాత్రమే చేసింది. దీంతో టైగా ముగిసింది. తర్వాత సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని తేల్చారు. ఇక సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నమీబియా 21 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పది పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. డేవిజ్ వీజ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి నమీబియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. సూపర్ ఓవర్‌లో వీజ్ బ్యాట్‌తోనూ చెలరేగాడు. అతనికే మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. అంతకుముంతు నిర్ణీత సమయంలో మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో నమీబియా బౌలర్లు సఫలమయ్యారు. ఒమన్ టీమ్‌లో కైల్ ఒక్కడే కాస్త రాణించాడు. కైల్ 24 పరుగులు చేశాడు. ఇక నమీబియా బౌలర్లలో ట్రంపెల్మాన్ నాలుగు, వీజ్ మూడు, ఎరాస్మస్ రెండు వికెట్లను పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నమీబియాను నిర్ణీత ఓవర్లలో 109 పరుగులు మాత్రమే చేసి మ్యాచ్‌ను టైగా ముగించింది. జాన్ ఫ్రైలింక్ (45), నికోలస్ డేవిస్ (24) రాణించినా ఫలితం లేకుండా పోయింది. ఒమన్ బౌలర్లలో మెహ్రాన్ ఖాన్ ఏడు పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీశాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066